
కథ

# బూమరాంగ్



"స్త్రీ పురుషులిద్దరూ స్నేహంగా వుండటం తప్పా?"

కోపంతో కళ్ళు ఎరుపెక్కి— గొంతు జీరపోయి ఆవేశంలో వణకుతూ అంది పూర్ణిమ.

గిరిప్రసాద్ మాట్లాడలేదు.

సిగరెట్ వెలిగించుకుని సోఫాలో వెనక్కు వాలాడు.

భర్త ప్రవర్తనతో మరింత రెచ్చిపోయింది పూర్ణిమ. అతనంతే— తానెంతో సీరియస్ విషయం అనుకున్నదాన్ని అతనితో చెబితే చాలా మామూలుగా తీసుకుని తేలిగ్గా నవ్వేస్తాడు—

"మిమ్మల్నే..."

ఆవేశంతో అతని దగ్గరకొచ్చి భుజం పట్టుకుని అంది పూర్ణిమ. అతను సిగరెట్ పీల్చి పొగపైకి వదిలి అన్నాడు.

"స్నేహానికి కూడా హద్దులుంటాయి పూర్ణా."

"స్నేహానికి— అందునా పవిత్ర స్నేహానికి హద్దులేవిటి?" అసహనంగా అంది.

అతనికి నవ్వొచ్చింది— నవ్వలేదు.

"స్నేహంలో— పవిత్ర స్నేహాలు— అపవిత్ర స్నేహాలు కూడా వుంటాయా?" అన్నాడు.

"లాజిక్కొద్దు— నా ప్రశ్నకు సమాధానం చెప్పు— దట్సాల్" అంది పూర్ణిమ.

అతను లేచి నిల్చున్నాడు— నెమ్మదిగా కిటికీ దగ్గరకెళ్ళి నిల్చుని బయటకు చూశాడు.

ఎదురింట్లో— అప్పుడే ఆఫీసునుంచొచ్చిన భార్యాభర్తలిద్దరూ స్కూటర్ దిగి లోపలికెళ్తున్నారు.

గిరిప్రసాద్ ఎప్పుడూ వచ్చే అనుమానమే వచ్చింది—

వీరందరికీ తానెదుర్కొంటున్న సమస్యలుండవా? ఇంత ఆనందంగా హాయిగా జీవితాన్ని ఎలా గడుపుతున్నారు?

ఇలాంటి సమస్యలన్నీ— అవి వారికి సమస్యలుగా కనిపించవేమో— తానే సాధారణ విషయాలన్నీ సమస్యలుగా చేసుకుని బాధపడుతున్నాడేమో.

రాజ్‌కిరణ్!!

ప్రస్తుతం గిరిప్రసాద్‌కు అతనే సమస్య—

తనింటికి రెండిళ్ళవతల ఉంటాడతను— మెడికల్ రిప్రజెంటివ్‌గా చేస్తున్నాడు— ఇంకా పెళ్ళి కాలేదు— అక్కా బావల దగ్గర వుంటున్నాడు. నలుగురిలో చప్పున కలిసిపోయే మనస్తత్వం అతనిది—

ఓ రోజు బోర్ కొడుతోంది ఏమైనా పుస్తకాలిమ్మని వచ్చాడు తన దగ్గరకు. రెండు ఛేజ్ నవల్లు ఇచ్చి పంపాడు— అప్పట్నుంచీ తనింటికి రాకపోకలు సాగిస్తున్నాడు. కలసిపోయే మనస్తత్వం గనుక— పూర్ణిమతో కూడా తనతో ఎంత చనువుగా ఉంటాడో ఆమెతో కూడా అలాగే వుండసాగాడు.

గిరిప్రసాద్ మొదట్లో ఈ విషయం ఆలోచించలేదు.

చాలాసార్లు— తాను ఆఫీసు నుంచి వచ్చేటప్పటికి—

రాజ్‌కిరణ్ — పూర్ణిమలు డ్రాయింగ్ రూంలో

కూర్చుని మాట్లాడుకుంటూ కనిపించారు.

అప్పటికీ అతనికి అనుమానం కలగలేదు. అతను కూడా వెళ్ళి వారి సంభాషణలో పాలు పంచుకునేవాడు.

కానీ— క్రమంగా ఓ విషయం అతనికి అర్థమైంది.

తన ప్రెజెన్స్ వారు భరించలేకపోతున్నారు!!

అప్పటి వరకూ ఎంతో సరదాగా మాట్లాడుకునే వారిద్దరూ— తను ప్రవేశించగానే ఇబ్బంది ఫీలై— పొడిగా మాట్లాడుకునేవారు. ఈ విషయం గురించి అతను చాలా తీవ్రంగా ఆలోచించాడు.

"స్త్రీ పురుషులిద్దరూ స్నేహంగా వుంటే తప్పా."

"ఏవిటాలోచిస్తున్నారు?" తీవ్రంగా ఉందామె స్వరం.

వెనక్కు తిరిగి భార్యను చూశాడు.

అది అమాయకత్వమో— అహంకారమో అతని కర్థం కాలేదు—

చాలా కోపంగా చూస్తోందతన్ని—

"చూడు పూర్ణా— నువ్వు పెళ్ళికాని అమ్మాయివి కాదు— పెళ్ళయి రెండు సంవత్సరాలైంది. ఆఫ్‌కోర్స్— అవతల వ్యక్తి ఎవరైనా కానీ— అతనితో సినిమాలు— హోటళ్ళు షికార్లు చేయటం కూడా పవిత్ర స్నేహంలో భాగమే అయితే సరీ— అలాంటి స్నేహాలు నాకిష్టం వుండవు" అన్నాడతను.



# చల్లా సుబ్రహ్మణ్యం

భార్యను సందేహించాలనుకున్నాడు— కానీ అతని మనస్తత్వం అదికాదు—

భార్యంటే— అచంచలమైన నమ్మకం— ప్రేమ ఉన్నాయతనికి— నాలుగైదు సార్లు— సినిమా థియేటర్స్ దగ్గర— హోటల్స్ దగ్గర కనిపించారతనికి—

ఇక సహించలేక పూర్ణిమను అడిగాడు.

దానికి ఆమె ప్రశ్న—

'ఛ— నీదింత సంకుచిత మనస్తత్వం అనుకోలేదు— భర్తగా నిన్ను గౌరవించాలంటే అసహ్యంగా వుంది" ప్రపంచంలోని అసహ్యాన్నంతా తన కళ్ళలోకి చూపిస్తూ అందామె.

"పూర్ణిమా."

ఆ గదిలో అతని కేక ప్రతిధ్వనించింది.

"ఇదే సన్నివేశం ఇంకో ఇంట్లో అయితే ఎం వుండేదో ఒక్కసారి ఆలోచించు— హిపోక్రసీ— యన్... అదంటే నాకసహ్యం అని నీకు తెలుసు. ఎవరి మధ్యనైనా అది భరించ గలనేమోగానీ

భార్యభర్తల మధ్య హిపోక్రసీ అంటే అసహ్యం నాకు. చెప్పు రాజ్‌కిరణ్ అంటే ఇష్టమనీ— అతనితో సినిమాలు షికార్లు నీకు థ్రిల్లింగ్ ఉన్నాయనీ, నిజాయితీగా ఒప్పుకో— అప్పుడు పరిష్కారం ఆలోచిద్దాం— అంతేగానీ— అతనితో దొంగ చాటుగా ఊరు మీద పడి తిరుగుతూ పవిత్ర స్నేహమని నన్ను మోసగించాలని ప్రయత్నించకు'' స్పష్టంగా— గంభీరంగా— ఎంతో ఆలోచించి తీసుకున్న నిర్ణయంలా చెప్పాడతను.

''అంత చిన్న విషయానికి ఇంత గొప్ప గొడవ చేసి— నన్నిలా హింసిస్తారని నేను ఊహించలేదు— యస్— నా మనస్సులో లేని భావాల్ని మీరే ప్రవేశపెట్టారు. ఇప్పుడు చెబుతున్నాను— రాజ్ కిరణ్ అంటే నాకిష్టం— అతని సన్నిధిలో నేను ప్రపంచాన్నే కాదు— నన్ను నేను మర్చిపోతాను— అతను లేకుండా నేను ఉండలేను— చెప్పు— నన్నేం చేయమంటావ్?''

సోఫాలో కూర్చుని తాపీగా అతన్ని చూస్తూ అంది పూర్ణిమ.

ఉదయం ఆరు గంటలకు బెడ్ మీద నుంచి లేచిన పూర్ణిమకు గిరిప్రసాద్ కనిపించలేదు—

అతని స్థానంలో దిండు కింద ఉత్తరం ఫ్యాన్ గాలికి రెపరెపలాడుతోంది!

★ ★ ★ ★ ★

సంవత్సరం గడిచింది.

''స్త్రీ పురుషులిద్దరూ స్నేహంగా ఉండటం తప్పా.''

ఉలిక్కిపడింది పూర్ణిమ— తలెత్తి చూసింది.

''అంటే— అంటే— దానితో సినిమాలు షికార్లు చేస్తూ— నా కళ్ళముందు నా ఇంట్లో దానికి భోజనాలు ఏర్పాటు చేస్తూ— కొసరి కొసరి తినిపించటం కూడా స్నేహమేనా?'' రోషంగా— అంది పూర్ణిమ.

ఆమె కన్నీళ్ళు ధారాపాతంగా చెక్కిళ్ళమీద ప్రవిస్తున్నాయి.

చిన్నగా నవ్వాడు రాజ్‌కిరణ్ —

''యస్— అది స్నేహమే— పవిత్ర స్నేహం— నీ మనస్సు కల్మషం లేనిదైతే నీకే తప్పు కనిపించదు— కానీ— రంగుటద్దాల్తో లోకాన్ని చూడటానికి అలవాటు పడిన నీకు— ప్రపంచమంతా అలాగే కనిపిస్తుంది'' అన్నాడు సిగరెట్ వెలిగించి.

ఆమె పవిట కొంగుతో కన్నీళ్ళు తుడుచుకుంది

చప్పున అతని సోఫా ప్రక్కన కూలబడి— అతని చేయి పట్టుకుని అంది.

''ప్లీజ్ కిరణ్— నన్ను అన్యాయం చేయకు— నిన్ను నమ్ముకుని అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భర్తను సైతం వదిలి నువ్వే సర్వస్వంగా నమ్మి నీతో వచ్చాను— ఇప్పుడు నువ్విలా ప్రవర్తిస్తే— నా జీవితం

[illegible]



ఏం కావాలి?''

పెద్దగా నవ్వాడు రాజ్‌కిరణ్.

''పిచ్చి పూర్ణిమా— ఇప్పుడు నీ జీవితానికి ఏం ప్రమాదం జరిగిందని అలా బాధపడుతున్నావ్— నీ పేరు మీద బ్యాంక్‌లో పాతికవేలున్నాయి— మా కంపెనీలో నేనిప్పించిన రెండు వేల రూపాయల జీతం వచ్చే ఉద్యోగం వుంది— ఇప్పుడు నీకేం తక్కువైంది?'' అన్నాడు.

''అంటే— అంటే పాతికవేలు— నెలకు రెండువేల రూపాయల జీతం ఉంటే చాలా కిరణ్. స్త్రీలకి అంతకు మించి ఇంకే అవసరం లేదా?'' కోపంగా అంది.

''నువ్వు చెప్పే అవసరాలు నీకు తీరటం లేదా?''

ఉలిక్కిపడిందామె—

ఇంత నీచంగా కూడా మాట్లాడే మనుషులుంటారని అప్పుడే తెలుసుకుంది.

''ఆ అవసరాలే తీరాలంటే— భర్తనొదిలి నీతో రావల్సిన ఖర్మ నాకుండేది కాదు'' ఆవేశంగా అంది.

''మరి నాతో ఎందుకొచ్చావో తెలుసుకో వచ్చా?'' విస్కీ సిప్ చేస్తూ అడిగాడు.

''గిరిప్రసాద్‌లో కనిపించనివి నీలో కనిపించాయి — నీ మాటలు మనస్తత్వం నా మాటకు నువ్విచ్చే గౌరవం అన్నీ నీపట్ల నన్ను ఆకర్షితురాలిని చేశాయి— అంతేగానీ... అంతేగానీ...''

ఆవేశం ఆవేదనగా మారి చేతుల్లో ముఖం దాచుకుందామె.

''ట్రాష్— నథింగ్ బట్ ట్రాష్— మనిద్దరం ఇలా కలిసి ఉండటానికి కారణం నువ్వు చెప్పే గౌరవాలు మనస్తత్వాలు కాదు— నేను నీ మీద మోజు పడ్డాను— నువ్వు నా మీద మోజు పడ్డావ్. మన అవసరాలు తీర్చుకోవటానికి ఇందాక నువ్వు చెప్పిన గౌరవప్రదమైన పదాల్ని ముసుగులుగా వేసుకున్నాం— అంతే'' చిన్నగా నవ్వుతూ అన్నాడతను.

''...నీకు రాజ్‌కిరణ్ పట్ల ఉన్న వ్యామోహాన్ని, ఆకర్షణను, పవిత్ర స్నేహం ముసుగులో తీర్చుకోవాలనుకున్నావ్— నాకు తెలిసిపోయే సరికి— అదే స్నేహం ముసుగులో తెగించావ్— క్షమిస్తే ఓ నిజం చెబుతాను. ఆడమగ కుక్కల మధ్య ఆకర్షణ కలిగినప్పుడు పది కుక్కలు అడ్డొచ్చినా— కొట్లాడి— పోట్లాడి— తమ అవసరం తీర్చుకుంటాయి. మీ ఇద్దరి పవిత్ర స్నేహం కూడా అలాంటిదే...'' గిరిప్రసాద్ ఉత్తరంలో వాక్యాలు గుర్తొచ్చాయామెకు.

అను భర్త ఉత్తరం చదివి ఆరోజు అతన్ని విపరీతంగా అసహ్యించుకుంది— ద్వేషించింది— తమ పవిత్ర స్నేహాన్ని ఇంత నీచంగా వర్ణిస్తాడా అని జీవితంలో అతని ముఖం చూడకూడదని నిర్ణయించుకుంది— కానీ— కానీ—

ఎవర్ని నమ్మి— భర్తను అసహ్యించుకుందో—

అతను కూడా ఇప్పుడు అదే మాట అంటున్నాడు—

ఆమె మనస్సులో చిన్న కుదుపు—

హృదయం మనస్సును నిలదీసే సన్నివేశం—

మనస్సు పొరల మధ్య నిగూఢీకృతమైన ఆలోచనల్నీ కరిగి... కరిగి నగ్నంగా ఆవిష్కరింపబడుతుంటే ...

అంతరాత్మ అడిగే ప్రశ్నలకు సమాధానాలు లేక—

తలదించుకుంది పూర్ణిమ.

సరిగ్గా అప్పుడే— ఖాళీ అయిన విస్కీ బాటిల్లో అగ్గిపుల్ల వేశాడు రాజ్‌కిరణ్.

ఆమె మనసులాగే— అది భగ్గుమంది!!

★ ★ ★ ★ ★

''స్త్రీ పురుషులిద్దరూ స్నేహంగా ఉండటం తప్పా అని నేనడగను పూర్ణా— ఎందుకంటే— అలాంటి స్నేహాలు, తప్పులు చేయటం నాకలవాటు లేదు గనుక— అందుకే స్నేహం ముసుగులో కాదు— నా జీవితంలో నువ్వు లేని వెలితిని భర్తీ చేసుకోవటానికి నువు చేసిన గాయాలు మానటానికి నాకు తోడు కావాలనిపించింది— అందుకే— శిల్పకు నా అభిప్రాయం చెప్పాను— ఆమె అంగీకరించింది— ఇప్పుడు శిల్ప నా భార్య...''

అతని కళ్ళలో కోపం— కసి— పగ— ప్రతీకారం

Edited Printed and Published by *D. BHEEM REDDY* for Kakatiya Publications, 5-8-55/A, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201181. Madras Office: 149, Hobibullah Road, Plot No: 7, T.Nagar, Madras-600 017, Phone:8252940, Printed at *M/s CARD BOX COMPANY*, Offset Printers, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201718.

ఏమీ లేవు—
ఇంతకాలానికి తన దగ్గర కొచ్చిన భార్యవల్ల ఏ మాత్రం ద్వేషం ఆనవాళ్ళు లేవు.
నవ్వుతూ— చాలా హాయిగా నవ్వుతూ చెప్పిందామె.
పూర్ణిమకు కన్నీళ్ళు రాలేదు—
"... ఎప్పటికైనా— నీ ఇంటిని వెలుగుమ్యంటూ పవిత్ర పూర్ణిమా— కానీ అప్పటికి నీ చేతులు కాలిపోతే— నేను నిప్పుపోయుల్లో అవుతాను— మనిషి జీవితంలో వేసే అతి చిన్న తప్పటడుగు— భవిష్యత్తులో ఎంత దారుణానికి దారితీస్తుందో చేసినప్పుడు అర్థం కాదు."
భర్త ఉత్తరం గుర్తొచ్చిందామెకు.
"అయితే— అయితే ఇప్పుడు నన్నేం చేయమంటావ్?"

ఏలాంటి నగలు
ఆడపిల్లల మనస్తత్వాల్తో ఆడుకునే— అదుగో— నీ అభిమాన రచయితల్లాడగు..."
ఒకప్పుడు—
అపురూప గ్రంథాలుగా— అవిలు తనలాంటి వారి ఉద్ధరించటానికే అలాంటి అవతార పురుషులైన రచయితలు అవతరించారని నమ్మి వారిని ఆరాధించిన ఆమెకు—
ఇప్పుడు—
తనలాంటి వారి జీవితాల్ని నాశనం చేసే క్షుద్ర సాహిత్యంలా అనిపించింది.
"గిరి— ఐయామ్ రెడీ."
తల తిప్పి చూస్తోంది పూర్ణిమ.
అద్భుతమైన సౌందర్యం ఆమెది— ఆమెనలో ఊహించిందామె—
"నేను చదివే శిల్పా— అన్నట్లు— ఈమె పూర్ణిమ— నా మాజీ భార్య" నవ్వుతూ పరిచయం చేశాడు గిరిప్రసాద్.
ఆశ్చర్యంగా చేతులు జోడించింది శిల్ప.
పూర్ణిమ చేతులు జోడించలేదు—
ఒక్క క్షణం—
ఒకే ఒక్క క్షణం— ఇద్దర్నీ చూసి—
గిరుక్కున వెనక్కు తిరిగి— విసురుగా వెళ్ళిపోయింది—
అసహాయ సంధ్యలో— దూరమవుతున్న ఆమెను — కిటికీలోంచి చూస్తూ— బాధగా నిట్టూర్చాడు గిరిప్రసాద్.
భుజం మీద చల్లని స్పర్శకు వెనక్కు తిరిగాడు—
"బాధ పడుతున్నావా గిరీ."
జాలిగా అడుగుతోంది శిల్ప.
అతను చిన్నగా నవ్వి అన్నాడు.
"నా బాధను తీర్చటానికి నువ్వుండగా— బాధపడటానికి నేను భయపడను శిల్పా!!!"

# కవితాలహరి

## రాడార్ వ్యూ

### అర్థరహితం

మెరవని ఆశలో
మొలిచేది అహం మొక్కలే
మరువని సింగిల్లో
మెరిసేది స్వార్థం మొక్కలే
ముసుగుగని 'హేట్‌బుక్'లో
ఎక్కువగా అర్థం కాని లెక్కలే
సాగర వంచనలో
జన ప్రవాహంలో ఎనేది కేకలే
ఇప్పకోట్ల జీవరాశులో
ఒకే పటువు మేకలే
ఎక్కడ ఎప్పుడు ఎప్పుడైనా
ముందుగా కాలేది పాకలే.

— తంగిరాల రమేష్‌బాబు.



### ప్రచారం

ఎప్పుడూ అవ్వారా
వాడలా...!
తిరుగుతూనే వుంటాడు
మీ వాడలా...
వాడవాడలా...!!

— బి. వెంకటేశ్వరరావు.

### అంతా ఒక్కటే

వనలెన్నైనా బంగారు మొక్కటే
బట్టలెన్నైనా మాట ఒక్కటే
కొమ్మలెన్నైనా గాండు మొక్కటే
అందమ్మలెన్నైనా పువాది ఒక్కటే
మతములెన్నైనా మానవత్వమొక్కటే
బంధలెన్నైనా మమ్మ ఒక్కటే
గోవులెన్నైనా పాలు ఒక్కటే
పుష్పములెన్నైనా తావిమొక్కటే
శాస్త్రములెన్నైనా సారమొక్కటే
భాషలెన్నైనా భక్తి ఒక్కటే
నేతలెన్నైనా దేశమొక్కటే
దూరములెన్నైనా రక్తమొక్కటే
దారులెన్నైనా గమ్యమొక్కటే
జాతులెన్నైనా నీతి ఒక్కటే

— కంపెల సత్యనారాయణ,
మొలగవల్లి.



### కలిమిలేములు

వానికి పోర్టికోలు
అరక్క
వాడు...!
వానికి పొట్టకు
పొక్క
వీడు...!!

— బి. వెంకటేశ్వరరావు.



### నిస్వార్థం

స్వార్థం మనిషిని బలి కోరుతుంది
ప్రేమ మనిషి చెలిమి కోరుతుంది
స్నేహం అమృతంలాన్ని
అందం ఆనందాన్ని
ప్రేయసి ప్రియుని ఆమోదాన్ని
ప్రియుడు ప్రేయసి అందాన్ని అంటూ
స్వార్థపరులే
నిస్వార్థంతో ఆ విశ్వం వృష్టిని
కోరుకునేది అమ్మ ఒక్కటే

— రవికాంతి, రాచ.